సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,21 జూన్ 2024


# ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు




**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ ఎం.వెంకటరామయ్య అద్యక్షతన జరిగింది. 400సంవత్సరముల వైభవం కలిగిన రెవెన్యూ శాఖ యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను, తహసీల్దార్ వెంకటరామయ్య వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలు అందించి వివిధ స్థాయిల్లో పదవీ విరమణ పొందిన రిటైర్డ్ తాసిల్దార్ లు జల్లి కేశవరావు, కొంపెల్ల ప్రసాదరావు, రిటైర్డ్ ఉప తహశీల్దార్ పోతాప్రగడ రామకృష్ణ, రిటైర్డ్ సీనియర్ సహాయకులు పుసులూరి విశ్వనాధం, రిటైర్డ్ గ్రామ రెవెన్యూ అధికారిలకు సన్మానంచేసిసత్కరించారు

. తహశీల్దార్ కార్యాలయంలో సుధీర్ఘ కాలముగా నైట్ వాచ్‌మన్‌గా పనిచేస్తూ ఈ నెల ఆఖరుకు పదవి విరమణ చేయనున్న కట్టుంగ కాంతారావుకు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. రెవెన్యూ డే సందర్భముగా తహశీల్దార్ వారిని కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు దుస్సాలువతో ఘనముగా సత్కరించారు. కార్యక్రమములో లొల్ల గ్రామ సర్పంచ్ కాయలు జగన్నాథం, మాజీ సర్పంచ్ కరుటూరి నరసింహారావు, దొడ్డపనేని త్రినాథ్, తోటకూర సుబ్బరాజు,ఎం.శ్రీహరి,ముదునూరుసుబ్బరాజు,కార్యాలయసిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది మరియు గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటన విజయవంతం

## - అక్కడ చేపట్టిన కార్యక్రమాలను వివరించిన విసి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు








**కాకినాడ, మేజర్‌న్యూస్ :** విదేశాలలో స్థిరపడిన జెఎన్‌టియుకె కాకినాడ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులను యూనివర్శిటీ అభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు గాను పూర్వ విద్యార్థుల ఆహ్వానం మేరకు ఉపకులపతి ప్రొ. జివిఆర్.ప్రసాదరాజు మరియు యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ ఎం.కృష్ణప్రసాద్ మరియు కెనడా నుండి ప్రొ.జెవిఆర్. మూర్తిలతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం చేపట్టిన అమెరికా పర్యటన విజయవంతం కావడంతోపాటు అక్కడ చేపట్టిన కార్యక్రమాలను ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు వివరించారు. ఈ పర్యటన ద్వారా ముఖ్యంగా పూర్వ విద్యార్థుల సంబంధాలను మెరుగుపరచడం ద్వారా ఉన్నత విద్యనభ్యసించేందుకు అమెరికా వెళ్లే విద్యార్థులకు ఉత్తమ మార్గదర్శకంలభిస్తుందన్నారు.పరిశ్రమప్రాయోజిత పరిశోధనా ప్రాజెక్టుల ద్వారా పరిశ్రమల సహకారాన్ని మెరుగుపర్చడంతో పాటు విద్యార్థులకు మెరుగైన ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్స్‌లభిస్తాయన్నారు.యుఎస్ విశ్వవిద్యాలయాలతో కలిసి ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా జాయింట్ ఎంఎస్ ప్రోగ్రామ్‌లు నిర్వహించేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు.యుఎస్ విశ్వవిద్యాలయాల సహకారంతో తదుపరి జాయింట్ గ్రాంట్స్ కోసం దరఖాస్తు చేసేందుకు మిస్సౌరీ యూనివర్శిటీతో చర్చలు జరిపామని,గతంలోఇదేయూనివర్శిటీతో పార్టనర్‌షిప్-2020 గ్రాంట్‌ను 2020-2022మధ్యవిజయవంతంగా అమలు చేసి అమెరికా ప్రభుత్వం నుండి ఎక్సెలెన్స్ సర్టిఫికెట్ పొందడం జరిగిందన్నారు. జెఎన్‌టియుకె కాకినాడ 2015-2019వరకు చికాగో స్టేట్ యూనివర్శిటీతో కలిసి ఒబామా-సింగ్ ఇనీషియేటివ్స్ గ్రాంట్స్‌ను విజయవంతంగా నిర్వహించామన్నారు. అదేవిధంగా కంటెంట్, అసైన్‌మెంట్‌లు మరియు ఇంటర్న్‌షిప్స్ కోసం ఇన్ఫోసిస్, విప్రో సంస్థలతో జాయింట్ ఎంఎస్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించనున్నామన్నారు.జెఎన్‌టియుకె క్యాంపస్‌లో విద్యా వాతావరణాన్ని మరింత మెరుగుపర్చేందుకు కాలిఫోర్నియా రాష్ట్రానికి చెందిన పూర్వ విద్యార్థులు తమవంతుసహకారం అందించనుండడం అభినందనీయమని, యూనివర్శిటీకి న్యాక్ ఏ+, కళాశాలకు ఎన్‌బిఏ గుర్తింపు లభించడం,విద్యార్థులుమెరుగైనప్యాకేజీలతో ప్లేస్‌మెంట్స్ పొందడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా డల్లాస్‌కు చెందిన పూర్వ విద్యార్థులు జెఎన్‌టియుకె విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, టెక్నికల్ మ్యాన్‌పవర్ సపోర్ట్, పరిశ్రమ ప్రాయోజితాన్నిపెంచేలక్ష్యంతో పరిశ్రమలతో సహకారం, పరిశోధనలపై సహకారం అందించనున్నారన్నారు.అలాగే జెఎన్‌టియుకె పూర్వ విద్యార్థులతో కలిసి జార్జ్ మాసన్ యూనివర్శిటీ, క్యూరీ లెర్నింగ్ సంస్థ వ్యవస్థాపకులతో సమావేశం కాగా క్వాంటమ్ కంప్యూటింగ్‌పై ఆన్‌లైన్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. ఈ పర్యటనలో భాగంగా యూనివర్శిటీ ఆఫ్ సిలికాన్ ఆంధ్రా, యూనివర్శిటీ ఆఫ్ మిస్సౌరీ, టెక్సాస్ ఏ&ఎం, చికాగో స్టేట్ యూనివర్శిటీ సందర్శించడంతో పాటు చికాగోలోని కాన్సులేట్ జనరల్‌ను కలవడం జరిగిందని, పూర్వ విద్యార్థులైన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశం కావడంతో పాటు వోజిక్ ఏఐలో ఇంటర్న్‌షిప్ అందించేందుకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థి డాక్టర్ వాసు తదితరులకుఅభినందనలుతెలియజేస్తున్నామన్నారు. జెఎన్‌టియుకె పూర్వ విద్యార్థుల ఆహ్వానం మేరకు శాన్‌ఫ్రాన్సిస్కో, డల్లాస్, వాషింగ్టన్ డిసిలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశాలలో పాల్గొన్నట్లు ఉపకులపతి వివరించారు. అమెరికాలోని మిస్సౌరీ యూనివర్శిటీ, చికాగో స్టేట్ యూనివర్శిటీ, టెక్సాస్‌లోని ఏ&ఎం యూనివర్శిటీలతో సహకార కార్యక్రమాలు, స్టూడెంట్-ఫ్యాకల్టీ ఎక్చేంజ్ ప్రోగ్రామ్, అంతర్జాతీయ గ్రాంట్ల మంజూరు కొరకు దరఖాస్తు చేయడం మరియు వివిధ యూనివర్శిటీల అధికారులతో సమావేశమై విద్య మరియు పరిశోధనలలో సహకారం కోసం చర్చలు జరిపామన్నారు. యూనివర్శిటీ ఆఫ్ మిస్సౌరీలో డా.కాల్యమ్ ప్రసాద్ బృందంతోను, నెట్‌వర్క్ ఆఫ్ నెట్‌వర్క్స్ గ్రాంట్ కోసం దరఖాస్తు చేసేందుకు మిస్సౌరీ యూనివర్శిటీలోని కెమిస్ట్రీ గ్రాడ్యుయేట్ రిక్రూటర్ & అసోసియేట్ ప్రొఫెసర్ డా.సబిన్ హండాతో సమావేశమయ్యామన్నారు. టెక్సాస్ ఏ&ఎంలో పూర్వ విద్యార్థులతో సమావేశమై అధ్యాపకులు మరియు విద్యార్థుల మార్పిడి కోసం ఇంటర్న్‌షిప్‌లు వంటి సహకార కార్యకలాపాలను ప్రారంభించేందుకు చర్చించగా త్వరలో టెక్సాస్ ఏ&ఎం నుండిప్రతినిధిబృందంజెఎన్‌టియుకె సందర్శించనుందన్నారు .చికాగో స్టేట్ యూనివర్శిటీ (సిఎస్‌యు)తో కలిసి కొలాబొరేటివ్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ నిర్వహించేందుకు సిఎస్‌యు ఉన్నతాధికారులతో సమావేశమై కోర్సు రూపకల్పనకై చర్చలు జరిపామన్నారు. అదేవిధంగా జెఎన్‌టియుకె ప్లాటినం జూబ్లీ & అలూమ్ని సెంటర్ నిర్మాణానికి పూర్వ విద్యార్థుల నుండి విరాళాలు సేకరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సీతా ముత్యాల భాస్కరరావును కలిసి కృతజ్ఞతలు తెలియజేశామన్నారు.

## గిరిజన అభ్యర్థులకు డీఎస్సీ కోచింగ్ ఇవ్వాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన అభ్యర్థులకు డీఎస్సీ కోచింగ్ ఇవ్వాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే కు వినతి పత్రాన్ని అందజేసారు. గురువారం డీఎస్సీ కోచింగ్ నిమిత్తం ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కంగల శ్రీనివాసు తదితరులు ఐటీడీఏ పీవో ను కలవడం జరిగింది. రంపచోడవరం, చింతూరు డివిజన్లు పరిధిలోని 11 మండలాల బిఇడి, బిఇడి చేసిన నిరుద్యోగ ఆదివాసీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఏర్పాటు చేయమని ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పిఓను కలవడం జరిగింది. ఈ విషయంపై ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే స్పందించి కచ్చితంగా డీఎస్సీ కోచింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. త్వరలో బిఇడి, బిఇడి చేసిన అభ్యర్థులకు ఎగ్జామ్ పెట్టి ప్రతీ వైటీసీలో 50 మంది నిరుద్యోగ అభ్యర్థులకు సెలెక్ట్ చేస్తామని చెప్పడం జరిగింది. ఈవిధంగా సెలెక్ట్ చేసిన అభ్యర్థులకు ఉచిత భోజన సదుపాయం కల్పించి కోచింగ్ ఇప్పిస్తామని పిఓ హామీ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఐటీడీఏ పీవోకు ఆదివాసీ ఉద్యోగులసంఘం,ఆదివాసీసంక్షేమ సాంస్కృతిక సంఘంతరపునన్యవాదాలు తెలియ జేయడం జరిగింది.పిఓను కలిసిన వారిలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కంగల శ్రీనివాసు, అదివాసీ సంక్షేమ సాంస్కృతిక సంఘం అధ్యక్షులు మడకం ప్రసాద్ దొర, ప్రచార కార్యదర్శి చవలం శుభ కృష్ణ, కార్యదర్శులు కంగల అబ్బాయి దొర, బంధం పోతన్న దొర, బంధం రామకృష్ణ, కుంజం రామకృష్ణ, కారం రామన్నదొర, నడిపూడి సంజీవ రెడ్డి, నిరుద్యోగ యువత ఉన్నారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవం



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** రెవెన్యూ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలోరెవెన్యూదినోత్సవకార్యక్రమం తహసీల్దార్ జె.విమలకుమారి అధ్యక్షతనకార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో రెవెన్యూశాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు వివరించారు. రైతులకుఅదంగల్, 1బి, విద్యార్థులకు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పంపిణి చేయడమైనది. అనంతరంరెవెన్యూ శాఖలో పనిచేసి పదవీవిరమణ చేసిన ఉద్యోగులనుసన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బూడిద వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దారు నాగపద్మాలక్ష్మి, ఆర్.ఐ.ఎమ్. డి.ఇబ్రహీం, కార్యాలయసిబ్బంది,వీఆర్వోలు, వీఆర్ఏలు మరియు గ్రామ సర్వేర్లు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విదేశీ ప్రోత్సాహ పథకానికి అంబేద్కర్ పేరు పెట్టాలి



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** విదేశాల్లో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ గత ప్రభుత్వం పెట్టిన అంబేద్కర్ పేరు తీసేసి తన జేబులో డబ్బులు ఖర్చు పెట్టినట్టు పథకానికి జగన్ పేరు పెట్టుకున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్య నిర్వాహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎస్సీ ఎస్టీలకు 27 పథకాలు తొలగించిన ప్రభుత్వం తొలగించిన 27 పథకాలలో మొదటిగా అంబేద్కర్ విదేశీ విద్య పేరు పెట్టాలని ఆశిస్తున్నామని ఆయనకోరారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రిచంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముని మనమడు శ్రీ అద్వేత్‌చే కనకాభిషేకం



**అంబాజీపేట, మేజర్‌న్యూస్ :** నాలుగో తరం వారసుడు వచ్చిన శుభ తరుణంలో మునిమనుడిచే ముత్తాతకు కనకాభిషేకం జరిపిన అరుదైన సంఘటన అంబాజీపేట మండలం మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని కోటివారి ఆగ్రహారంలో జరిగింది.అగ్రహారం చెందిన కొత్తూరు సత్యనారాయణమూర్తి చిట్టిబాబు వారి కుమారుడు కొత్తూరు సుబ్రహ్మణ్యం వారి కుమారుడు ధర్మతేజ కుమారుడు శ్రీ అద్వేత్ చేతుల మీదుగా వేదమంత్రాలు నడుమ కనకాభిషేకం ఘనంగా జరిగింది. సన్మాన గ్రహీత చిట్టిబాబు కు ముగ్గురు కుమార్తెలు, ఒకకుమారుడు కాగా మనమడు ధర్మతేజ ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. ఇతనికికుమారుడు జన్మించడంతో ముత్తాతకు కనకాభిషేకం జరిపించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రుల తోపాటు నాయకులు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు, నేలపూడి స్టాలిన్ బాబు, మహిపాల తాతాజీ రవణం రాము, కొల్లూరి దివాకర్, ఆదుర్తి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాలమ్మ తల్లి జాతర





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :**అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కేంద్రమైన రంపచోడవరంలోని రెడ్డి పేటలో కొలువైన గ్రామ దేవత మాతృశ్రీ గంగాలమ్మతల్లి జాతరఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు మొక్కుబడులు, పసుపు కుంకుమలు, చీర సారెలు సమర్పించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ఆలయ గిరిజన పూజారులు ముర్ల పొట్టిరెడ్డి, సంకురమ్మ అర్చకత్వంలో తెల్లవారు ఝూము వరకు గిరిజన సాంప్రదాయ పద్ధతిలోభక్తిపారవశ్యంతోఅమ్మవారినిపూజించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, ధర్మ ప్రచార భక్తమండలి సభ్యులు, ఆలయ కమిటీ, ముర్లకొమ్మిరెడ్డి, కలుముల చిన్నారెడ్డి, కలుముల వెంకటరెడ్డి, సంకూరు వెంకటేష్ రెడ్డి, సంకూరు సంజీవ్ రెడ్డి, ముర్ల బాలురెడ్డి, లక్ష్మి, ముర్లనందిని, ముర్ల శ్రీనువాసరెడ్డి, అనసూయ, గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి (ఎస్.ఎస్.ఎఫ్) తదితరులు పాల్గొన్నారని ధర్మ ప్రచార భక్త మండలికో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియ చేసారు.

## లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే

## స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు - ఆర్‌డీవో ఇట్ల కిషోర్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో గురువారం ఆర్‌డీవో ఇట్ల కిషోర్..వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌డీవో కిషోర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టాలన్నారు.అల్ట్రాసౌండ్ వైద్యపరీక్షలులింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యానేరమని డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించేస్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయనస్పష్టంచేశారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 112 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏప్రిల్, మే రెండు నెలలకు రెండు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 68 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆర్డీవో ఆదేశించారు. అదేవిధంగా మత్స్యకార గ్రామాలు, స్లమ్ ఏరియాలపై దృష్టిపెట్టి, పాఠశాల విద్యార్థినిరకు, మహిళలకు బాల్య వివాహాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో ఎంఎల్‌ఎచ్పీ, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. మండలాల వారిగా అబార్షన్ అయిన మహిళల వివరాలు సేకరించాలన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లోనూ పీసీ, పీఎన్డీటీ చట్టానికి సంబంధించిన బోర్డులను, వాల్ పోస్టర్లను, ధరల పట్టిక, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-3365ను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక ఉద్యోగి మార్పు, ఒకటి మెషిన్ మార్పు, ఒక స్కానింగ్ సెంటర్ పునరుద్ధరణకు సంబంధిచిన ప్రతిపాదనలు ఈ సమావేశంలో చర్చించి జిల్లా స్థాయి కమిటీ అమోదమునకు పంపించడం జరిగినదని ఆర్డీవో కిషోర్ తెలిపారు. సమావేశంలో డీఐవో డా. కె.రత్నకుమార్, జీజీహెచ్ రేడియాలజిస్టు డా.జి హరిత, పీడీయాట్రిషన్ డా ఎం.కీర్తి ప్రియాబీ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధి కేసింహాద్రి,పీఠాపురం,తాళ్ళరేవు, పెద్దాపురం సీడీపివోలు హెల్త్‌ఎడుకేటర్ పి.సత్యవతి, అసిస్టెంట్ ఎల్.శృతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆత్రేయపురం ఎంపీపీ కుండా అన్నపూర్ణ జడ్పిటిసి బోనం సాయిబాబా అన్నారు. గురువారం ఎంపీపీ అన్నపూర్ణ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలువురు సభ్యులు మండల పరిధిలో సమస్యలు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బొబ్బర్లంక ముక్తేశ్వరం కాలువకు అధికంగా సాగునీరు విడుదల చేయడంతో మెర్లపాలెంలో నారుమడులు ముంపు గురయ్యాయని మెర్లపాలెం సర్పంచ్ ఆందోళన వెలిబుచ్చారు. ఖరీఫ్ సాగులో పంట చేలు ముంపు బారిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాగునీటి సరఫరాలో ఇరిగేషన్ అధికారులు స్థానిక రైతులకు ముంపు సమస్య లేకుండా లోల్ల లాకుల నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరారు. అంకంపాలెం సబ్ స్టేషన్ ఏర్పాటు చేసిన ట్రాన్స్కో అధికారులు గ్రామంలో పూర్తిస్థాయిలో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయకపోవడంతో లోఓల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని అవసరం మేరకు గ్రామంలో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అంకంపాలెం సర్పంచ్ ఎం.రాజు ట్రాన్స్కో అధికారులను కోరారు. ర్యాలీ శివారు చిన్నంవారి పాలెంలో అంగన్వాడి కేంద్రాన్ని వేరే ప్రాంతానికి తరలించడంతో చిన్నంవారి పాలెంలో పౌష్టికాహారం బలహీనవర్గాలకు చెందిన చిన్నారులకు అందడం లేదని, చిన్నంవారి పాలెంలో మంజూరైన అంగన్వాడి కేంద్రాన్ని అక్కడే కొనసాగే విధంగా చూడాలని జడ్పిటిసి బోనం సాయిబాబా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమీక్షలో భాగంగా ఆత్రేయపురం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు 21 వేల పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఎంఈఓ వరప్రసాదరావు తెలిపారు. ఉద్యానవన పంటల సాగు ప్రోత్సాహంలో భాగంగా గులాబీ, నిమ్మ, నారింజ, కొబ్బరి తదితర పంటసాగు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పెట్టుబడులు సాయం అందిస్తున్నట్లు ఉద్యానవన శాఖ అధికారి సమావేశంలో తెలిపారు. ఆత్రేయపురం పంచాయతీ భవనం పాడైపోయినందున కొత్తగా నిర్మించిన భవనంలోకి మార్చాలని సర్పంచ్ గద్దం సుధ అధికారులను కోరారు. వివిధ శాఖల అధికారులతో ఎంపీడీవో వెంకటేశ్వరరావు సమీక్ష జరిపి సభ్యుల సందేహాలను నివృత్తి చేయించారు. వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


## రైస్ ఫోర్టిఫికేషన్‌పై ఐఈసి అవగాహన ప్రచారం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలోని తారకరామ నగర్ 10వ వార్డులో ఉన్న రేషన్ దుకాణం వద్ద భారత ఆహార సంస్థ, కాకినాడ, డివిజనల్ మేనేజర్ విమ్లాక్ష్ మున్నిలాల్ గౌతమ్ అధ్యక్షతన మెయిన్ డిపో కాకినాడ అధికారులు బలవర్ధకమైన బియ్యం (రైస్ ఫోర్టిఫికేషన్) పై ఐఈసి అవగాహన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ అధికారులు మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ రైస్ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు లబ్ధిదారులకు వివరిస్తూ ఒక కేజీ సాధారణ బియ్యంలో 10 గ్రాములు ఫోర్టిఫైడ్ రైస్ కలుపుతారని, ఈ ఫోర్టిఫైడ్ రైస్‌లో విటమిన్స్, ఐరన్, పోలిక్ యాసిడ్ మొదలైన సూక్ష్మ పోషకాలు ఉండడంతో రక్తహీనత, నాడీ సంబంధిత వ్యాధులు దూరమవుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ అధికారులు ఎస్.ఎమ్.అల్తాఫ్ హుస్సేన్ , మేనేజర్ (డిపో), ఎం.వి.ఎల్.ఎస్. ముత్యాల రావు, మేనేజర్ (డిపో), యల్లా శ్రీనివాస్, మేనేజర్ (టెక్నికల్), డిపో సిబ్బంది మరియు టెక్నికల్ సిబ్బంది పాల్గొని లబ్ధిదారులకు బలవర్ధకమైన బియ్యం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

## మరీ ఇంత నిర్లక్ష్యమా...?

### - కార్యదర్శులపై కమిషనర్ మండిపాటు
### - 41వ సచివాలయం ఆకస్మిక తనిఖీ
### - 11 మందికి షోకాజ్ నోటీసులు





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో సచివాలయ కార్యదర్శుల అలసత్వంపై కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు కొరడా ఝుళిపించారు. బాధ్యతా రహితంగా పనిచేస్తున్నారన్న అభియోగంపై 11కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. గురువారం కాకినాడగాంధీనగర్41 డివిజన్ ఏ-బి సచివాలయాలను కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో అనేక లోపాలను గుర్తించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అడ్మిన్లు, వివిధ విభాగాల సచివాలయ కార్యదర్శుల పనితీరుపై తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. డ్రెస్ కోడ్ ఉల్లంఘించడం, సమయపాలన పాటించకపోవడం,రికార్డులనిర్వహణలో అలసత్వాన్ని గుర్తించారు. అక్కడ ఉన్న రికార్డులను తనిఖీచేశారు. అనేకలోపాలు బయట పడటంతో కమిషనర్ వెంకటరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇందుకు బాధ్యులైన ఆ రెండు సచివాలయాలకు చెందిన 11 మందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రజలకు దగ్గరగా మెరుగైన సేవలు అందించాల్సిన సచివాలయ కార్యదర్శులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే మరిన్ని కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.కాకినాడ నగరంలోని మిగిలిన సచివాలయాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎటువంటి లోపాలు కనిపించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెలిచేరు గ్రామ శివారు యు.జి.పాలెం కు చెందిన బొల్లం వెంకన్న (47) కూలి పని చేసుకుని జీవిస్తాడు. వివాహమై కుమారుడు, కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసై బుధవారం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలిపాడు. అతనిని రాజమహేంద్రవరం హాస్పటల్లో చేర్చారు. గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. సోదరుడు బొల్లం నాగరాజు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు.

# ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే



రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్: మండలంలోని రాజవొమ్మంగి సెక్టార్ పరిధిలో రాజవొమ్మంగి -4సెంటర్ నందు ప్రీస్కూల్‌గ్రాడ్యుయేషన్ డేనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిగ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాజవొమ్మంగి పంచాయతీ సర్పంచ్‌రమణ హాజరయ్యారు. సూపర్ వైజర్‌పిఅరుణ లత,అంగన్వాడీ వర్కర్స్ - కెవెంకటలక్ష్మి, కుమారి, రమణి, నూకరత్నం,సుందరమ్మ ఎం.వీరలక్ష్మి,ఎల్ వీరలక్ష్మి, పిలక్ష్మి,పివరలక్ష్మి, ఎల్ సత్యవతి,ప్రీ స్కూల్ పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలానే రాజవొమ్మంగిలో ఉన్న అంగన్వాడి సెంటర్ నుండి 17 మంది ప్రీ స్కూల్ విద్యార్థులకు టీసీలు ఇవ్వడం జరిగింది.

# పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

**- నా భర్త కుటుంబం, భర్త స్నేహితులను ఇబ్బందులకు గురి కాకుండా కాపాడాలి..**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన రెడ్డి ప్రియాంక**

**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్** : కాకినాడ రూరల్ తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ప్రేమ జంట పరారీ అయ్యి, విజయవాడ సూర్యపేట పోలీస్ స్టేషన్‌లో సరెండర్ అయ్యారు. సేవ లోవరాజు (28), రెడ్డి ప్రియాంక (26) సూర్యపేట పోలీస్ స్టేషన్ చేరి తాము ప్రేమించుకుని వివాహం చేసుకున్నామని, అయితే తమకు తన తల్లిదండ్రుల నుండి ప్రాణహాని వుందంటూ రెడ్డి ప్రియాంక పోలీసులకు పిర్యాదు చేసింది.తన భర్త కుటుంబం, తన భర్త స్నేహితులను ఇబ్బందులకు గురి చేయకుండా కాపాడాలని వాంగ్మూలం ఇచ్చింది.




సూర్య

తూర్పుగోదావరి

శుక్రవారం

21 జూన్ 2024




# రమ్య ఆస్పత్రి వద్ద ఆందోళన






**- ఆస్పత్రి సీజ్ చేయాలని డిమాండ్**

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : కాకినాడలోని రమ్య హాస్పిటల్ ను డాక్టర్ పితాని అన్నవరం నిర్వహిస్తున్నారు. గతంలో ఈయన వైసిపి ఆరోగ్య విభాగం అధ్యక్షునిగా పనిచేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంతో సస్పెండ్ చేశారు. మొన్నటి ఎన్నికలలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యేగా ఇండిపెండెంట్ గా పోటీ చేసారు. కనీసం 500 ఓట్లు కూడా రాలేదు. ఇదిలా ఉంటే ఈ ఆసుపత్రిలో సిజేరియన్ కాకుండా వాదా దాస్ కుమారుడుహర్యానాలో ఎయిర్‌పోర్టులోమెకానిక్‌గా పనిచేస్తున్నారు. అతని భార్య గర్భవతి. ఆమెను గతంలో ఈ రమ్య ఆసుపత్రిలో చేర్చగా కొద్దిరోజులు ట్రీట్మెంట్‌చేసిడెలివరీకిఇంకా టైం పడుతుందంటూ పంపేసారు. గురువారం ఆమెకు నొప్పులు వస్తుంటే గురువారం తిరిగి ఇదే ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆమెను జనరల్ వార్డులో చేర్చారు. అనంతరం ఆసుపత్రి థియేటర్‌కు మార్చారు. ఆ సమయంలో ఆమె భర్త, మామగారు ఇతర బంధువులు కూడా అక్కడే ఉన్నారు. పరీక్షించిన వైద్యులు బానే ఉంది అన్నారు. కొద్ది సేపటి తర్వాత డాక్టరు రక్తం శాంపిలిచ్చి ఈ గ్రూపు బ్లడ్ కావాలని చెప్పడంతో బ్లడ్ బ్యాంక్ కు వెళ్లారు. అక్కడ పరీక్షించిన బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు చనిపోయినవారి బ్లడ్ ఇది అంటూ చెప్పారు. దాంతో ఇక్కడికి వస్తే డాక్టర్ విచిత్రమైన సమాధానం చెప్పారు. బ్లడ్ కోసం వెళ్లిన భర్త తిరిగి వస్తుండగా ఇక రక్తం అవసరం లేదని ఫోన్ వచ్చిందని మృతురాలు మామ దాసు వెల్లడించారు. కొంతసేపటికి తమకు తల్లి, బిడ్డకు సీరియస్ అయింది, ఇద్దరూ చనిపోయారని మాత్రమే చెప్పారని దాస్ ఆరోపించారు. కనీసం తమకు చెప్పకుండా మృతదేహాలు కూడా అంబులెన్స్‌లో పెట్టేసారు. ఆ అంబులెన్స్‌ఈఆసుపత్రికి చెందినది కాదు, బయటనుంచి తీసుకొచ్చారని వారు ఆరోపిస్తున్నారు. తాము ఆపరేషన్ థియేటర్ కొచ్చి పరిశీలించిగా తల్లి, బిడ్డ మృతదేహాలు లేవు. ఇదేమిటి అని అడిగితే కొత్త పేషెంట్ వస్తున్నారు. అందుకే అంబులెన్స్‌లోపెట్టామని డాక్టర్ సమాధానం చెప్పారని ఆరోపించారు. కేవలండాక్టర్‌నిర్లక్ష్యంతోతల్లి,బిడ్డను చంపేసారు అంటూ బంధువులు ఆందోళన చేపట్టారు. 12 గంటల వరకు బానే ఉందని చెప్పారు. 12:45కు చనిపోయిందని చెప్పారు 45 నిమిషాల సమయంలో ఏం జరిగింది చెప్పడం లేదు. కనీసం ఇతర డాక్టర్లను కూడా తీసుకురాలేదు. ఇది పూర్తిగా డాక్టర్ల నిర్లక్ష్యం అంటూ దాసు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. మృతురాలి భర్త విషాదంలో ఉండి ఏం మాట్లాడలేకపోతున్నారు. ఆయన కూడా కొద్దిసేపు డాక్టర్‌తో వివాదానికి దిగారు. దుఃఖం ఆపుకోలేక విలపిస్తున్నారు. పూర్తిగా డాక్టర్ నిర్లక్ష్యం ఇది. ఎందుకుచనిపోయిందిచెప్పాలి. డాక్టర్లపైచర్యతీసుకోవాలి. ఆసుపత్రి సీజ్ చేయాలంటూ ఆందోళన చేశారు.కానీ డాక్టర్ పితాని అన్నవరం అక్కడికి చేరుకుని తమ చేతుల్లో ఏమీ లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో వారు కేసు పెడతామని వెల్లడించారు.

## డి.అంజని సుపుత్రీ దేవికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ,మేజర్‌న్యూస్** : నిపుణుల బృందం సిఫార్సు మేరకు డి.అంజని సుపుత్రీ దేవి సిద్ధాంత వ్యాసం "ఫేసియల్ ఎమోషన్ రికగ్నిషన్ సిస్టమ్ యూజింగ్ డీప్ లెర్నింగ్ అప్రోచస్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్‌సైన్స్& ఇంజనీరింగ్ (సిఎస్‌ఈ) విభాగంలోలభించినది. డి.అంజని సుపుత్రీ దేవి తన సిద్ధాంతవ్యాసాన్నికాకినాడలోనిజెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) సిఎస్‌ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఇ.సునీత ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## టి.సూర్య కవితకి జెఎన్టీయుకె పిహెచ్‌డి



కాకినాడ,మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు టి.సూర్య కవిత సిద్ధాంత వ్యాసం "నోవల్ స్ట్రాటజీస్ ఫర్ ఎంఆర్‌ఐ రీకన్‌స్ట్రక్షన్ యూజింగ్ కంప్రెసివ్ సెన్సింగ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ'అవార్డుఎలక్ట్రానిక్స్& కమ్యూ నికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది.టి.సూర్యకవిత తనసిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోనిజెఎన్‌టియుకె యూనివర్శి టీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కాకినాడ(యుసిఇకె)ఈసిఈవిభాగం రిటైర్డ్‌ప్రొఫెసర్ డా.కె.సత్యప్రసాద్‌ఆధ్వర్యపర్యవేక్షణలో సమర్పించారు.

## కె.వెంకటేశ్వర్లుకి జెఎన్టీయుకె పిహెచ్‌డి

**కాకినాడ,మేజర్‌న్యూస్** : నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.వెంకటేశ్వర్లుసిద్ధాంత వ్యాసం "ఫార్ములేషన్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ కోలన్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ ఆఫ్ వాంకోమిసిన్ హెచ్‌సిఐ" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' ఫార్మశీ విభాగంలో లభించినది. కె.వెంకటేశ్వర్లు తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్శిటీ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్‌లోని ఫార్మాస్యూటిక్స్ సీనియర్ ప్రొఫెసర్ డా.కె.వి.రమణమూర్తి మరియు సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ప్రొఫెసర్ డా. కె.రశిశంకర్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ఉత్తమ రెవెన్యూ ఉద్యోగిగా ఎస్.శ్రీనివాసరావు

**- జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా చేతుల మీదుగా అవార్డు**




**అల్లవరం, మేజర్ న్యూస్ :** రెవిన్యూ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో గల గోదావరి భవన్ వద్ద జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కోనసీమ జిల్లా పరిధిలో పనిచేస్తున్నటువంటి రెవెన్యూ ఉద్యోగులు అందరినీ ఆహ్వానించారు. రెవెన్యూ దినోత్సవ వేడుకలలో భాగంగా రెవిన్యూ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్నటువంటి రెవిన్యూ ఉద్యోగులకు ప్రశంసాపత్రంలను అందజేసి ప్రోత్సహించడమైనది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వారి కార్యాలయపు జూనియర్ సహాయకులు ఎస్.శ్రీనివాసరావు ఎంపిక కాబడి, ఉత్తమ రెవిన్యూ ఉద్యోగిగా అవార్డును జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా చేతుల మీదుగా అందుకున్నందుకు తహశీల్దారు, అల్లవరం, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు కార్యాలయపు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు అభినందించారు.

## సమాజ హితం కొరకు జర్నలిజం అడుగులు వెయ్యాలి

**- హెన్ ప్రాజెక్టు ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎన్.మూర్తి**



**కాకినాడ, మేజర్ న్యూస్** : జర్నలిజం విద్యార్థులు నైతిక విలువలు కలిగిన కలం యోధులుగా తయారవ్వాలని ఆకాంక్షించారు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ ప్రాజెక్టు స్టేట్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎన్.మూర్తి. కాకినాడ పి.ఆర్.ప్రభుత్వ కళాశాల జర్నలిజం విద్యార్థులు రేడియోఅల90.8ఎఫ్.ఎం సంస్థలో మూడు నెలలపాటు వృత్తి నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమానికి డి.ఎన్.మూర్తి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికేట్‌లను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతథి జె.ఎన్.టి.యు ఫ్యాకల్టీ ఆఫ్ లా డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిజం రెండు వైపులా పదునైన కత్తిలాంటిదన్నారు. వార్తా రచనలో ఎటువంటి పక్షపాత వైఖరిని చూపకూడదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రేడియో అల 90.8 ఎఫ్.ఎంస్టేషన్ డైరెక్టర్‌ఎం.సత్య, సామాజికవేత్త అల్లూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** 21-06-2024 తేదీన పి గన్నవరం మండలం నరేంద్రపురం సబ్ స్టేషన్ కు వచ్చు 33 కెవి కొత్తపేట నరేంద్రపురం లైనుపై ఉన్న చెట్ల కొమ్మలు ఆకులు తొలగించు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున సబ్ స్టేషన్ పరిధిలో వచ్చు నరేంద్రపురం రాజుల పాలెం పప్పుల వారి పాలెం కుందాలపల్లి ఆదిమూలం వారి పాలెం బెల్లంపూడి యర్రంశెట్టివారి పాలెం ఊడిమూడి ఊడిమూడి లంక గంటి పెదపూడి గంటి పెదపూడి లంక పశ్చిమగోదావరి జిల్లా పెదమల్లం లంక మరియు అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేయబడును. కావున సదరు గ్రామాల ప్రజలు విషయాన్ని గమనించిమావిద్యుత్‌సిబ్బందికిసహకరించవలసినదిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంరవికుమార్ కోరుచున్నాము.

## జగ్గంపేటలో డ్రైనేజీలు పూడికతీత ప్రారంభించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్:** స్థానిక శెట్టిబలిజిపేటలో మెయిన్ డ్రైనేజీలు పూడిక తీత కాకినాడ జిల్లాటిడిపిఅధ్యక్షులుజ్యోతులనవీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జీను మణిబాబు, ఎస్వీఎస్‌అప్పల రాజు మాట్లాడుతూ ఎన్నికలుపూర్తయిన తర్వాత మా నాయకుడు అసెంబ్లీలోప్రమాణ స్వీకారం చేయకుండానే అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టడం ఎన్నికలకు ముందు మానాయకులునెహ్రూ,నవీన్‌లుగ్రామాల్లో పర్యటించేటప్పుడు ప్రజల వివరించిన సమస్యలను ఒక్కొక్కటిగా తీర్చడంలో భాగంగా శెట్టిబలిజిపేటలో డ్రైనేజీల సమస్యను ముందుగా తీర్చాలని ఉద్దేశంతో పూడికతీత ప్రారంభించారు.అదేవిధంగాపుష్కర ఎత్తిపోతల పథకం సంబంధించి మొన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమస్య వివరించడం అప్పుడే అధికారులు దీనిపై చర్యలు ప్రారంభించడం జరిగిందని గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఒక్కరోజైనాప్రజాసమస్యల పరిష్కరించలేదని అభివృద్ధి కార్యక్రమాలుచేయలేదనివిమర్శించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, బచ్చులసుధీర్, పిలా మహేష్, కురుమల్ల నాగేశ్వరరావు, నేదూరి గణేష్, తోలుగంటి ప్రవీణ్ రెడ్డి, నండ్ల చిరంజీవి,రీస్‌రమణ,కొండ్రుతూశ్రీను,వైభోగులకొండబాబు యాదవ్, రాయి సాయి, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, తుమ్మల కిషోర్, గొర్రెల వీరబాబు, కింగంరామకృష్ణ,చేలికానిహరి ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, పలివెలఏసురాజుపాల్గొన్నారు.

## పట్టణ సమాఖ్యలు బలోపేతం చేయాలి

**- మెప్మా పిడి ప్రియంవద**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : ఎస్.హెచ్.జి.లు మహిళా సంఘాలు మరియు టి.ఎల్.ఎఫ్. సభ్యులు పట్టణ సమాఖ్యలను బలోపేతం చేయాలని మెప్మా పిడి ప్రియంవదతెలిపారు. గురువారం పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో మెప్మా విభాగం నందు మెప్మా సిఎంఎం భ్రమరాంబ అధ్యక్షతన ప్రాజెక్ట్ డైరెక్టర్ (మెప్మా) ఆర్‌పిలకు, మెప్మా సిబ్బందికి రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపి టిడ్కో ఇళ్ళు, బి.ఎల్.సి. ఇళ్ళు, పిఎం స్వానిధి రుణాలు, ఎస్‌హెచ్‌జిలు, మహిళా సంఘాలు, టిఎల్‌ఎఫ్ వంటి వాటిపై రివ్యూ నిర్వహించి, పురోగతిని సాధించాలని, మెప్మా సిబ్బందికి, ఆర్‌పిలకు ఆమె సూచించారు. ఈ సమావేశంలో మెప్మా సిఓలు శ్రీదేవి, ఉమా పార్వతి, పలువురు ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే అంతర్జాతీయ యోగా దినోత్సవం

**-పెరవలి వశిష్ట స్కూల్ ఆవరణలో ఏర్పాట్లు**




**పెరవలి,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయయోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీ శుక్రవారం నిడదవోలు నియోజకవర్గంలో పెరవలి మండల కేంద్రం పెరవలిలో వశిష్ట పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటలనుండి 11గంటల వరకు వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ ఓలేటి నారాయణ కుమార్ శిక్షకునిగా యోగాఅవగాహన కార్యక్రమంజరుగుతుందిఅనివశిష్టస్కూలు కరస్పాండెంట్‌ఓలేటి నారాయణ కుమార్ మేజర్ న్యూస్‌తో అన్నారు. వరుసగా పదవ సంవత్సరం ఈ కార్యక్రమం చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తోపాటు వారి తల్లితండ్రులు తోపాటు మండల స్థాయి రాజకీయ నాయకులు అధికారులు పాల్గొంటున్నారని కావునయోగాఅభిమానులుతో పాటు ప్రతి ఒక్కరూ ఈ యోగ డే కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

# డ్రైనేజీలపై శాశ్వత కట్టడాలా ?

**- సత్వరమే తొలగించండి - కమిషనర్ జే. వెంకటరావు ఆదేశం**

**- రైతు బజార్ సందర్శన - డి-సిల్టేషన్ పనుల పరిశీలన**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** డ్రైనేజీలను ఆక్రమించి వాటిపై శాశ్వత కట్టడాలు నిర్మిస్తే ఎలా?దీనివల్ల డ్రైనేజీలనుశుభ్రంచేయడంచాలా కష్టతరమవుతోంది... పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకంగా మారుతోంది... వెంటనే వీటిని స్వచ్ఛందంగా తొలగించి సహకరించండి...లేదంటే మేమే తొలగించాల్సివస్తుంది.. అంటూ కాకినాడ నగర పాలకసంస్థ కమిషనర్ జే. వెంకటరావు కొంతమంది వ్యాపారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే డ్రైనేజీలను ఆక్రమించి వేసిన స్లాబ్‌లను తొలగించి ఖాళీ చేయాలని ఆదేశించారు. గురువారం ఆయన తొలుత కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని రైతు బజార్‌ను సందర్శించారు.అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్‌లో రోజువారి ఉత్పత్తి అయ్యే కూరగాయల వ్యర్థాల తరలింపుతో పాటు, ఇతర సమస్యలపై కూడా ఆయన ఆరా తీశారు. అదే ప్రాంగణంలో డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న తీరును గుర్తించారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు శుక్రవారం సాయంత్రం రైతు బజార్ వ్యాపారులు, ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారు. మార్కెటింగ్ శాఖకు చెందిన అధికారులు, ఎస్టేట్ అధికారి ఆయన వెంట ఉన్నారుఅనంతరం 9వ సర్కిల్లోనూ, సాంబమూర్తి నగర్ ప్రాంతాలలో జరుగుతున్న పూడికతీత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. అక్కడి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. వర్షాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో డి-సిల్టేషన్ పనులను మరింత వేగవంతం చేసి వర్షాలుపడే సమయానికి ఎక్కడా ముంపు ఏర్పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఏ ఒక్క ప్రాంతంలోనూ వర్షపునీరు నిలిచిపోకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంహెచ్‌ఓ డాక్టర్ పృధ్వి చరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణ, సచివాలయ ఉద్యోగులు కమిషనర్ వెంట ఉన్నారు.

# అంబాజీపేటలో జూలై 5 నుండి కొబ్బరి కొనుగోలు ప్రారంభం

**- నిబంధనల మేరకే కొబ్బరి కొనుగోలు - ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు**



**అంబాజీపేట, మేజర్‌న్యూస్** : కొలుగోలు కేంద్రాలలో కొబ్బరిని విక్రయించే రైతులు, నోడల్ ఏజెన్సీ కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ ప్రతినిధులతో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌సమావేశపుహాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్‌ఫెడ్ మేనేజర్ సుధాకరరావు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో కొబ్బరి ధర పతనమైనప్పుడు రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించి నాఫెడ్ కేంద్రాల ద్వారా కొబ్బరిని కొనుగోలు చేస్తుందన్నారు. ఏపీ ఆయిల్ ఫెడ్, నాఫెడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించే కొబ్బరి కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకే ఎండు కొబ్బరిని కొనుగోలు చేస్తామని ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావు చెప్పారు. ఏపీ ఆయిల్ ఫెడ్ ఎండి చావల బాబూరావు ఆదేశాల మేరకు జూలై 5 నుండి అంబాజీపేట మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేయనున్న నాఫెడ్ కేంద్రంలో కొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు. ఈనెల 19 నుండి ఆర్బికేల్లో రిజిస్ట్రేషన్ ప్రారంభించామని, ఆర్బికేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల నుండే కొబ్బరిని కొనుగోలు చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫారం రైతులు వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు. అయితే ప్రభుత్వ నిబంధన మేరకు కొబ్బరిలో తేమశాతం, దుమ్ము, ధూళి, తదితర అంశాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని సుధాకరరావు తెలిపారు. మిల్లింగ్ కోప్రా క్వింటాలకు రూ. 11,160, బాల్ కోప్రా క్వింటాలకు రూ.12 వేలు మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎకరాకు నెలకు రెండు బస్తాలకు అనుమతిని ఇస్తారన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల నుండి ప్రయారిటీ ప్రకారమే కొబ్బరిని కొనుగోలు చేస్తామని, రైతులకు కేటాయించిన రోజునే కొబ్బరిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంను రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి శుభాష్, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ల చేతుల మీదుగా జూలై 5న ప్రారంభిస్తారని తెలిపారు. విడతల వారీగా కొత్తపేట ముమ్మిడివరం లలో కూడా నాఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని సుధాకరరావు తెలిపారు. జూలై నుండి సెప్టెంబర్ వరకు మూడు నెలల్లో 8 వేల టన్నుల కొబ్బరిని కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అనంతరం అధికారుల ఆదేశాల మేరకు మరో మూడు నెలలు కేంద్రాల నిర్వహణ పొడిగించే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఏజెన్సీ కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘవులు, డైరెక్టర్లు అడ్డాల గోపాలకృష్ణ,ముత్యాల జమ్మీల్, రైతులు అప్పన రవి, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, గుత్తుల చంటి, అప్పన సతీష్, గెల్లి సంతోష్, గోకవరపు శివ, బొమ్మిరెడ్డి శ్రీను, బచ్చు విశ్వనాథ కుమార్, కాసు బుజ్జి, ఆయిల్ ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ దెబ్బకు ముద్రగడ పేరు అధికారికంగా మారింది



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** పిఠాపురంలోపవన్‌కళ్యాణ్‌ను ఓడించకపోతే తన పేరు ముద్రగడ పద్మనాభంకాదు ముద్రగడ పద్మరెడ్డిగా మార్చుకుంటానని సవాల్ చేసిన ముద్రగడ..తనసవాల్‌ను స్వీకరించారు. పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 70 వేల పైచిలుకుతో గెలుపొందడమే కాదు ఏపీ ఉప ముఖ్యమంత్రితో పాటు పలు శాఖలకు మంత్రిగా బాధ్యతలు సైతం చేపట్టారు. ఇక పవన్ గెలుపు తో జనసేన శ్రేణులు , అభిమానులు ముద్రగడపైసెటైర్లు వేయడం మొదలుపెట్టారు. దీంతోతనపేరును మార్చుకున్నాడు. రిజిస్టర్ అధికారులుముద్రగడ పద్మనాభం పేరును.. ముద్రగడ పద్మనాభ రెడ్డిగా మారుస్తూ.. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ముద్రగడ పద్మనాభం ఎన్నికల ముందు వైసీపీలో చేరారు. అంతకు ముందు జనసేనలో చేరే ప్రయత్నం జరిగింది. వపన్ తో కలిసి పని చేయటానికి సిద్ధమని ముద్రగడ చెప్పుకొచ్చారు. కానీ, ముద్రగ ఇంటికి పవన్ వస్తారనే ప్రచారం జరిగినా సాధ్యపడలేదు. దీంతో, జనసేనలో చేరకూడదని నిర్ణయించిన ముద్రగడతో వైసీపీ నేతలు టచ్ లోకి వెళ్లారు. ఫలితంగా ఆయన వైసీపీలో చేరారు. పిఠాపురంలో పవన్ కు వ్యతిరేకంగా ప్రచారం చేసారు. పవన్ ను ఓడిస్తానని శపథం చేసారు. పవన్ ను ఓడించలేకపోతే తాను పద్మనాభ రెడ్డిగా పేరు మార్చుకుంటానని శపథం చేసారు. ఎన్నికల్లో పవన్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. దీంతో, ముద్రగడ పేరు ఎప్పుడు మార్చుకుంటారంటూ జనసేన శ్రేణులు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాయి. పేరు మార్పుకు వీలుగా అధికారిక ప్రక్రియకు ముద్రగడ దరఖాస్తు చేసారు. తాజాగా ముద్రగడ పేరును పద్మనాభ రెడ్డిగా మారుస్తూ ప్రభుత్వం నుంచి గెజిట్ జారీ అయింది. మొత్తం మీద పవన్ దెబ్బకు పేరు మారింది.

## పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రివర్యులుగా బాధ్యతలు స్వీకరించిన కందుల దుర్గేష్ -అభినందించిన బూరుగుపల్లి



**పెరవలి,మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా కందుల దుర్గేష్ జూన్ 20వ తేదీ గురువారం అమరావతిలోని సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారుఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తనకు అప్పగించిన శాఖలపై పూర్తి అవగాహన సాధించి తనపై ముఖ్యమంత్రి చంద్రబాబు జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.ఈ సందర్భంగా నిడదవోలు ఎమ్మెల్యేగా కందుల దుర్గేష్ ఎన్నికవ్వటానికి విశేషకృషి సల్పిన నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు మరియు ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు అమరావతిలోని మంత్రి చాంబర్‌కు వచ్చి అభినందించారు. వీరితోపాటు నిడదవోలు నియోజకవర్గం నుండి అమరావతి వచ్చిన తెదేపా బిజెపి జనసేన నాయకులు కూడా మంత్రి దుర్గేష్ కు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## బడికి పోదాం అవగాహనా ర్యాలీ



**పి.గన్నవరం, మేజర్‌న్యూస్ :** పి.గన్నవరం మండలంలోని ఆర్. ఏనుగుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి బడి బయట పిల్లలను గుర్తించేందుకు ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమం అవగాహన ర్యాలీని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కోనా హెలీనా, సిహెచ్. వీర బ్రహ్మానందం పాల్గొని మాట్లాడుతూ నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా బడి బయట పిల్లలను, బాల కార్మికులను, వివిధ కారణాల వలన చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించి వారిని బడిలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి ఎం.అర్జున్, వెల్ఫేర్ అసిస్టెంట్‌ఆదిబాబు,తదితరసిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ -2024కు సక్రమమైన కార్యాచరణ

### - జిల్లా కలెక్టర్ జె.నివాస్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** సక్రమమైన కార్యచరణ ప్రణాళికతో ఖరీఫ్ సీజన్–2024కుసన్నద్ధంకావాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో ఖరీఫ్ సీజన్–2024కు సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ జె.నివాస్.. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షాసమావేశంనిర్వహించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, స్టాక్ పాయింట్ల ద్వారా పంపిణీ, భవిష్యత్తు అవసరాలు, విత్తనాలు, ఎరువుల నాణ్యత పరీక్షలుబీ సీసీఆర్సీ కార్డుల పంపిణీ,పొలంబడి ద్వారా రైతులకునిర్వహిస్తున్నఅవగాహన కార్యక్రమాలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్..వ్యవసాయశాఖ ఏడీఎలు, వివిధ మండలాల వ్యవసాయ అధికారులతో చర్చించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యకలాపాలు, ఖరీఫ్–2024కు సిద్ధం చేసిన కార్యచరణ ప్రణాళికను ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్..జిల్లా కలెక్టర్ కు వివరించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.నివాస్‌మాట్లాడుతూ2024–ఖరీఫ్‌సీజన్లో సుమారుగా 97,543 హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, చెరుకు పంటలను సాగు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా సక్రమమైన కార్యచరణ ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ సాగుకు సన్నద్ధం కావాలని ఆయన స్పష్టం చేశారు. వివిధ సొసైటీలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయాన్నారు. ప్రాముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీపై పంపిణీ చేస్తున్న విత్తనాల వివరాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మార్కెట్లలో రైతులకు అమ్ముతున్న విత్తనాలు, ఎరువుల నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించి, వారంరోజుల్లో వివరాలు సమర్పించాలని ఆయన తెలిపారు. కౌలు రైతు ధ్రువీకరణ పత్రాల (సీసీఆర్సీ)కు సంబంధించి ఈ సంవత్సరానికి నిరేద్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కౌలు కార్డులు మంజూరు చేయాలన్నారు. తొలుత ఇప్పటికే కౌలు కార్డులు ఉన్న వారి రైతులకు కార్డుల పునరుద్ధరణ, కొత్త కార్డుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా పొలంబడి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తూ రైతులకు ప్రకృతి వ్యవసాయం, ప్రకృతి సహజ సిద్దామైన జీవ రసాయన ఎరువుల తయారీ, వినియోగంతో కలిగే లాభాలు, ప్రయోజనంపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రైతులు నాట్లు సకాలంలో వేసేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ సూచించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, కరప, తుని, జగ్గంపేట అదనపు వ్యవసాయ అధికారులు, వివిధ మండలాలవ్యవసాయవిస్తరణఅధికారులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 117రద్దు కోరుతూ ఎమ్మెల్యేకు వినతి



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** జీ.వో నంబర్ 117ను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే' అమ్మకు వందనం" అందించాలని, ప్రాథమిక విద్యను మాతృ భాషలో, సెకండరీ విద్యను తెలుగు, ఇంగ్లీష మీడియంలలో ఉంచాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కు ఎస్టీయు నాయకులు వినతిపత్రం అందజేశారు. సామర్లకోట మండలం అచ్చంపేట ఎమ్మెల్యే నివాసంలో గురువారం ఎస్టియు నాయకులు మూడోసారి పెద్దాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన రాజప్పను పూల మాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప సానుకూలంగా స్పందించి సమస్యలను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోర్త శ్రీనివాస్, కాశి విశ్వనాథ్, జిల్లా నాయకులు అర్జున్ కుమార్, శ్రీరామ చంద్రమూర్తి,జిలానీ, టివివి సత్యనారాయణ,సామర్లకోట నాయకులు చిట్టిబాబు, శ్రీనివాసరావు, సిహెచ్వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓఎన్జిసి ఆధ్వర్యంలో రూ.6 లక్షల విలువైన డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేత




**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్:** రాజమహేంద్రవరం ఓఎన్జిసి సెట్ మేనేజర్ సంతానం దాస్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్కు రూ ఆరు లక్షల విలువైన డ్యూయల్ డెస్క్ బెంచీలు గురువారం అందజేసి ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా సంతాన్ దాస్ దంపతులను, ఓఎన్‌జి సిసి బృందిని పాఠశాల స్వర్ణోత్సవ కమిటీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అస్సాం, గుజరాత్, రాజమండ్రి, బాంబే, చెన్నై,కొడైకాల్, అగర్తల్ డెహ్రాడూన్, లలో ఓఎన్జిసి ప్రధాన కార్యాలయాలు ఉన్నట్లు సంతాన్ దాస్ తెలిపారు. అలానే పాఠశాలకు వాటర్ ప్లాంట్, మరో 50 బెంచీలు బహూకరించినున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులు ఆటపాటలు ఆకట్టుకున్నాయి. దంతులూరి శివ రామచంద్ర రాజు, చీడిపల్లి అప్పారావు, పాఠశాల కమిటీ చైర్మన్ సిహెచ్ వీరబాబుతదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ తహశీల్దార్లు, ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌కు సత్కారం



**అల్లవరం,మేజర్‌న్యూస్:**రెవిన్యూదినోత్సవంసందర్భంగా తహశీల్దారు వారి కార్యాలయం అల్లవరం వద్ద తహశీల్దారు పి.సునీల్ కుమార్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అల్లవరం మండల పరిధిలో పనిచేస్తున్నటువంటి రెవెన్యూ ఉద్యోగులు అందరినీ ఆహ్వానించారు. తహశీల్దార్ అల్లవరం వారు రెవిన్యూ డిపార్ట్మెంట్‌యొక్కప్రాముఖ్యతను,ప్రజలతో రెవిన్యూశాఖకు గల సత్సంబంధాలను వివరిస్తూ ప్రజలకు రెవెన్యూ శాఖ జారీ చేసేటటువంటి ధ్రువపత్రాలు, రైతులకు జారీ చేసేటటువంటి పట్టాదారు పాస్ పుస్తకములు గురించి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెవిన్యూ ఉద్యోగుల యొక్క పాత్రను, మొదలగు విషయములగూర్చిఅవగాహన కల్పించడమైనది. రెవెన్యూ దినోత్సవ వేడుకలలో భాగంగారిటైర్డ్‌తహశీల్దార్లు ఎస్.అప్పారావు, వి.సత్యవతికు మరియు రిటైర్డ్ ఆఫీస్ సబార్డినేట్ వెంకటరత్నంకు ఒక మెమెంటో,శాలువ,పూలదండలతో వారిని సత్కరించారు. ఈసదస్సుకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం.దుర్గాశ్రీనివాస్, కార్యాలయపు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు హాజరైనారు.

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

### –సీఐ లక్ష్మణరావు



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జగ్గంపేట సిఐ లక్ష్మణరావు అన్నారు. గురువారం విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా జగ్గంపేట సిఐ లక్ష్మణరావు తన సిబ్బందితో జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని మెయిన్ రోడ్‌పై వాహనాల తనిఖీ నిర్వహించారు.అనంతరం గ్రామంలో పర్యటించారు. గ్రామంలోనిఏ ఒక్కరు విభేదాలకు పోకుండా మలుచుకోవాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండాసమన్వయంతోఉండాలనిసిఐలక్ష్మణరావు తెలియజేశారు.

## రామోజీరావు చేసిన సేవలు మరువలేనివి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** పత్రికా రంగంలో చెరుకూరి రామోజీరావు చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. ఆయన సంస్కరణ దినం సందర్భంగా మండలంలోని అంకంపాలెం గ్రామంలో ఆయన సంస్మరణ సభ జరిపి వారికి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్రమంలోకొత్తపేట నియోజక వర్గ కాకతీయ కమ్మ సంఘ ఆధ్యక్షుడు దోడ్డపనేని త్రీనాధరావు, మాజీ సర్పంచ్ కరటూరి నరసింహారావు, కుదప కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ ముత్తాబత్తులరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ మరిడమ్మ అమ్మవారి ఊయ్యాల తాళ్ళోత్సవం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:**పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్ధానం నందు ఆషాఢ మాస జాతర మహోత్సవాలు పురస్కరించుకుని మరిడమ్మ అమ్మవార్కి ఊయాల తాళ్ళోత్సవం శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి పాత పెద్దాపురం వారిచే అత్యంత వైభవంగా నిర్వహించబడునని, దేవస్ధాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి సిహెచ్.రామ మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ యావన్మంది భక్తులు,ప్రజలు పాల్గొనవలసినదిగా ఆయన కోరారు.

## జి.రాగంపేటలో రెవెన్యూ సేవలపై అవగాహన

### – ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీఓ సీతారామారావు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలో గురువారం రెవెన్యూ దినొత్సవం పురస్కరించుకుని డిప్యూటి తహశీల్దార్ కె.పద్మజారెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్డీఓ జె.సీతారామారావు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూన్ 20వ తేదిన రెవెన్యూ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి తీరువా పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన వీఆర్వోలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుంగా శేఖర్‌బాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ), టిడిపి నాయకులు దేవళ్ళ వరప్రసాద్ (బోసు), దూసర్లపూడి ఏసుబాబు, మండిపూడి ఏసుబాబు, సాంబత్తుల వెంకటేశ్వర్లు, అడపా వెంకటేష్, ఎంపిటిసి కాలె అనూరాధ, వార్డు మెంబర్లు దూసర్లపూడి మధు, పసల సుబ్బారావు (గాంధీ), వీఆర్వో వెంకటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఆర్డీఓ జె.సీతారామారావును గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు.

## శ్రీప్రకాష్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మనమంతా ఏ మతస్థులైనప్పటికి భరతమాత బిడ్డలమని యోగా చేసే విధానంలో ఎన్ని మార్పులు ఉన్నా అన్నిటికి మూలం పతంజలి మహర్షి అందించిన సూత్రాలేనని శ్రీప్రకాష్ సినర్జి పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ అన్నారు. గురువారం శ్రీప్రకాష్ సినర్జి పాఠశాలలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మరియు ఈశా ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. భరతమాతకు మరియు రాష్ట్రయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపకులు కె.బి.హెడ్గేవార్, ప్రస్తుత అధ్యక్షులైన మోహన్ భగవత్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ యొక్క జెండాను ఎగురవేసి, కార్యక్రమం ప్రారంభించారు. ప్రొఫెసర్ సంతానం మాట్లాడుతూ యోగా అంటే వ్యాయామ సాధనాల సమాహారం అధ్యాత్మిక రూపం అని, వేదములు, పురాణాలు, ఉపనిషత్తులు, భారతం, రామాయణం, భాగవతం, భగవద్గీతలలో కూడా యోగా ప్రస్తావన ఉందని, వాటిని పతంజలి మహర్షి పతంజలి యోగా సూత్రాలుగా క్రోడీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ సంస్థ తరపున వచ్చిన వలంటీర్లు విద్యార్థులకు వివిధ యోగాసనాల గురించి తెలియజేసి విద్యార్థులచే చేయించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తరపున రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యనారాయణమూర్తి విద్యార్థులకు సూర్య నమస్కారాల యొక్క గొప్పతనం గురించి తెలియజేసి విద్యార్థులచే సూర్యనమస్కారాలు చేయించారు. అనంతరం విద్యార్థులకు తరగతుల వారీగా అర్హత పత్రాలను ఈ కార్యక్రమంలో న్యాయవాది పి.ఎస్.ఎన్.మూర్తి, భారతీయ జనతాపార్టీ ప్రస్తుత పట్టణ ప్రెసిడెంట్ ప్రసాద్, రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు,ఈశా ఫౌండేషన్ వలంటీర్లు, పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాన్వెంట్‌లు వద్దు... అంగన్వాడీ ముద్దు...!



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** కాన్వెంట్‌లు వద్దు... అంగన్వాడీలు ముద్దు అని నినదిస్తూ సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో అంగన్వాడీలు చిన్నారులచే ప్రత్యేక అవగాహనా ర్యాలీని నిర్వహించారు. వేట్లపాలెం గ్రామంలో మూలపేట, కందదపేట, దుర్గా నగర్ అంగన్వాడి కేంద్రాల పరిధిలో అయిదు సంవత్సరాలు వయసు నిండిన పిల్లలకు "గ్రాడ్యుయేషన్" కార్యక్రమంను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత మూడు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో విద్యాభ్యాసం చేసిన అయిదేళ్లు నిండిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులతో స్థానికంగా ఉన్న వీదుల్లో ప్రత్యేక అవగాహన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిడిపివో ఉష మాట్లాడుతూ "అంగన్వాడి పిలుస్తుంది" కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మూడేళ్లు వయసు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చుకుని వారికి ఆట పాటలతో కూడిన విద్యను అందించనున్నట్టు వారు చెప్పారు. వేలకు వేలు ఫీజులు చెల్లించి చిన్నారులను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించడం కన్నా ఆట పాటలతో పోషకాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యాన్ని అందించే అంగన్వాడీ కేంద్రాల్లోనే చేర్పించి తల్లిదండ్రులు చిన్నారుల ఉన్నత స్థితికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమం సెక్టర్ పరిధిలోని అంగన్వాడీలు ఎస్కే ఫాతిమా బిబి, పి కనక తులసి, ఏ సత్య గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలి

### - స్త్రీ సంక్షేమ శాఖ పిడి సూర్యలక్ష్మి



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** ఐసీడీస్, అంగన్వాడీ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని స్త్రీ సంక్షేమ శాఖ పిడి సూర్యలక్ష్మి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని సిడిపిఓ, సూపర్వైజర్ల తో రాజవొమ్మంగి ఐసీడీస్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. మహిళలకు, చిన్నారులకు పౌష్టికాహారంసక్రమంగాఅందేలాసిడిపిఓలు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి సేవలు ఎలా అందుతున్నాయో పరిశీలించాలన్నారు. ప్రతి సెంటర్ నందు ఓబీ లు చూసుకొని కావలసిన ఇండెంట్ ప్రతినెల ఐదు లోపు ప్రభుత్వానికి పంపించాలన్నారు. తొలి తగ లబ్బర్తి2, అనంతగిరి అంగన్వాడి సెంటర్ ను ఆమె తనిఖీ చేశారు. రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవిని ఆమె మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంగన్వాడి కార్యకర్త ఎమ్మెల్యే కావడం రాష్ట్రంలోనే తొలిసారి అనిఆమె అభి వర్ణించారు. పిడి తో పాటు డివిజన్ పరిధిలోని సిడిపిఓలు ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భేటీ బచావో బేటి బడావో కార్యక్రమం ద్వారా ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మైనర్ లను వేధించినట్లు ఎఫ్ ఐ ఆర్ నమోదు, వైద్యుల నుండి సర్టిఫికెట్, కోర్టు డిక్లరేషన్ జరిగినట్లయితే బాధితులకు స్త్రీ సంక్షేమం ద్వారా లక్ష రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు 96 కిచెన్ గార్డెన్స్, 121 ఇంకుడు గుంటలు 35 ఎల్ఈడి టీవీలు మంజూరైనట్లు పిడి సూర్య లక్ష్మి తెలిపారు.

## కంపెనీ గేటు ముందు బైటాయించిన రాక్ సిరామిక్స్ వర్కర్లు



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** అక్రమంగా తొలగించిన తమని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాక్ సిరామిక్స్ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో కంపెనీ గేటు ముందు బైటాయించారు. కంపెనీ నుండి కార్మికులను తొలగించి నేటికి 65 రోజులు అయ్యిందని కుటుంబాలు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి డి. క్రాంతికుమార్ మాట్లాడుతూ రాక్ యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రశాంతంగా ఆందోళన నిర్వహిస్తుంటే కంపెనీ యాజమాన్యం కార్మికులను తక్కువగా చూస్తుందన్నారు. భవిష్యత్‌లో అన్నిరంగాల కార్మికులను సమీకరించి గేటుకు అడ్డుగా కూర్చుంటామని హెచ్చరించారు. కంపెనీ నిర్వహణను పూర్తిగా అడ్డుకునే వరకూ తెచ్చుకోవదని హితవు పలికారు. కొత్తకొత్తగా కంపెనీలో పనులు చేసి కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న వీరు కార్మికులను తొలగింపుకు నష్టాలు కారణం అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బయటకార్మికులను తీసుకోవడానికి ఇంటర్వూలకు పిలుస్తున్నారని అన్నారు. తక్షణం కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. వర్షంలో సైతం కార్మికులు ధర్నా కొనసాగించారు.కార్యక్రమంలో చంద్రశేఖర్, గంగాధర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు,అర్జున్ రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


## ఎన్డీయే కూటమితో మంచి పాలన

### –జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** నూతనంగా ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంతో ప్రజలకు మంచి సుపరిపాలన లభిస్తుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులుతుమ్మలరామస్వామి(బాబు) తెలిపారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో సామర్లకోట పట్టణ పరిధి గణపతి నగరం శిరిడి సాయిబాబా వారి ఆలయంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి తదితర నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంవద్ద108 కొబ్బరి కాయలతో జనసైనికులుఎన్నికలమొక్కులుచెల్లించారు. తెలుగు దేశం,జనసేన,బిజెపిపార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు అందించిన సహకారం మరువలేనిదన్నారు.ప్రజలకు నిరంతరం ప్రభుత్వం సేవలు అభివృద్ధి సంక్షేమ పథకాలు లభించేలా కృషి చేస్తానని రామస్వామి బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్టా జానకీ రామారావు, మంచెంసాయి, అత్తిలికృష్ణ, జనసేన నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు పాల్గొన్నారు.

## పెదబ్రహ్మాదేవంలో 27న ఉచిత కంటి వైద్య శిబిరం



**సామర్లకోట,మేజర్‌న్యూస్:** సామర్లకోట మండలం పెదబ్రహ్మాదేవం గ్రామంలోని శ్రీ శారద రామకృష్ణ సేవాసమితిఆధ్వర్యంలో కాకినాడ శ్రీ కిరణ్‌కంటిఆసుపత్రిసౌజన్యంతో ఈనెల27వతేదీ గురువారం ఉచిత నేత్ర చికిత్స శిభిరాన్ని నిర్వహిస్తున్నట్టు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ చెప్పారు.గ్రామంలో ప్రజలే కాకుండా పరిసర గ్రామాలైన ఇల్లపల్లి, రంగాపురం, జి మేడపాడు, మత్రిపూడి, తుమ్మలపల్లి గ్రామాల ప్రజలు సైతం శిబిరంలో పాల్గొనే విధంగా ఆటో మైక్ ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్నట్టు చెప్పారు. ఉదయం8గంటలనుంచిమధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరిగే ఈశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలకు వివరాలకు984837474,90003 76666 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని అధ్యక్షులు గంగాధర్ తెలిపారు.